# వానరుడు నరుడైన క్రమంలో శ్రమ పాత్ర

ఫ్రెడరిక్ ఎంగెల్స్



572
ఎంగెల్స్-వానరు
118761

# వానరుడు నరుడైన క్రమంలో శ్రమ పాత్ర

ఫ్రెడరిక్ ఎంగెల్స్

# వానరుడు నరుడైన క్రమంలో శ్రమ పాత్ర

ఫ్రెడరిక్ ఎంగెల్స్

ప్రజాశక్తి బుక్‌హౌస్
ఎమ్‌హెచ్ భవన్ ప్లాట్ నెం 21/1 అజామాబాద్ ఆర్‌టిసి కళ్యాణమండపం దగ్గర
హైదరాబాద్ 20 ఫోన్ 040 27660013

92767

సుందరయ్య గ్రంథాలయ సంస్థ ACC No 1866 హైదరాబాద్ 500032

572

C-9569

అనువాదం నిడమర్తి ఉమా రాజేశ్వరరావు

572
11876

ప్రచురణ సంఖ్య 76

ప్రథమ ముద్రణ నవంబరు 20 0
ద్వితీయ ముద్రణ నవంబరు 20 3

వెల ₹ 0

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
87 2, చిక్కడపల్లి హైదరాబాద్ 20 ఫోన్ 27608107

బ్రాంచీలు
హైదరాబాద్ విజయవాడ విశాఖపట్నం తిరుపతి ఖమ్మం
హన్మకొండ నల్గొండ గుంటూరు ఒంగోలు

ముద్రణ
ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్ హైదరాబాద్
web e www p bh n

# వానరుడు నరుడైన క్రమంలో శ్రమ పాత్ర

యావత్సంపదకూ శ్రమే మూలాధారమని రాజకీయార్థికవేత్తలు నొక్కి వక్కాణిస్తున్నారు సంపద సృష్టికి ప్రకృతి తరువాత శ్రమే అసలైన ఆధారం శ్రమ దేన్నయితే సంపదగా మారుస్తుందో ఆ పదార్థాన్ని ప్రకృతే సమకూరుస్తున్నది కాని శ్రమపాత్ర యింతకన్నా అపారమైన విలువ కలిగినది మానవ మనుగడ అంతటికీ ఇదే ప్రప్రధానమైన ముఖ్యావసరం అది ఎంత ముఖ్యమైనదంటే ఒకవిధంగా శ్రమే మానవుని సృష్టించిందని చెప్పవలసి వుంటుంది

లక్షలాది సంవత్సరాలకు పూర్వం యింకా నిర్ధిష్టంగా నిర్ధారణకాని ఒకానొక యుగంలో భూమి చరిత్రకు సంబంధించి భూవిజ్ఞాన శాస్త్రజ్ఞులు మూడవదని ఎలిచే భూ యుగంలో అందునా ముప్పాతిక మూడుపాళ్ళు ఆ యుగాంతంలో ఉష్ణ మండలానికి చెందిన ఎదో ఒక ప్రదేశంలో బహుశ యిప్పుడు హిందూ మహాసముద్రంలో కలసి పోయిన విశాల భూఖండంపైన బాగా అభివృద్ధి చెందిన నరరూప వానర జాతి ఒకటి వుండేది మన యీ పూర్వీకుల గురించి డార్విన్* యించుమించుగా సరైన వర్ణనే చేశాడు వాటికి శరీరమంతా వెంట్రుకలుండేవి గడ్డాలుండేవి మొనలు తేలిన చెవులుండేవి అవి చెట్లపైన గుంపులుగా నివసస్తుండేవి చెట్లెక్కడంలో కాళ్ళు చేతులు భిన్నమైన పనులను

---

★ డార్విన్ Darw n చార్లెస్ రాబర్ట్ 809- 882 ఆంగ్ల ప్రకృతి అధ్యయనవేత్త శాస్త్రీయ పరిణామవాద జీవశాస్త్ర ఎతామహుడు- సం

---

నిర్వహించాల్సి వుంటుంది తమ జీవన పద్ధతిని అనుసరించి చదునైన నేలపై కదలవలసి వచ్చినపుడు యీ వానరాలు క్రమంగా నడకలో–అను తమ చేతులను ఉపయోగించే అలవాటును కోల్పోయి అంతకంతకు నిటారుగా నిలవడానికి అలవాటు పడ్డాయి ***వానరుడు నరుడుగా పరివర్తన చెందే క్రమంలో యిదే నిర్ణయాత్మకమైన ముందంజ***

ఈనాటికీవున్న నరరూప వానరాలన్నీ నిటారుగా నిల్చొని కేవలం తమ కాళ్ళ మీదనే ఒక చోటు నుంచి మరొక చోటికి వెళ్ళగలవు అయితే అత్యవసర పరిస్థితిలో మాత్రమే అవి అలా చెయ్యగలవు ఈ నడక వికారంగా వుంటుంది చేతులను ఉపయోగించడంతో సహా సగం వంగిన భంగిమలో నడవటం వీటికి సహజాతి సహజం వీటిలో ఎక్కువ భాగం ముంజేతి వ్రేళ్ళ కణుపులను నేలపై ఆన్చి కాళ్ళను దగ్గరకు లాక్కొని పొడుగు చేతుల సందులో నుంచి శరీరాన్ని వూపుకుంటూ కుంటివాళ్ళు ఊతకర్రల ఆధారంతో నడిచినట్లు నడుస్తాయి నాలుగు కాళ్లమీద నడిచేందుకూ రెండు కాళ్ళమీద నడిచేందుకూ మధ్యగల పరివర్తన దశలన్నీ వానరాల్లో సాధారణంగా యీనాటికీ మనకు కనిపిస్తాయి ఎదియేమైనప్పటికీ రెండు కాళ్ళ నడక వీటిలో దేనికైనా అవసరమైనదే తప్ప అలవాటైనది కాదు

రోమశులైన మన పూర్వీకులు నిటారగా నడవటం మొదట ఒక నియమంగానూ తర్వాత అవసరంగానూ మారటానికి కారణం ఆనాటికి చేతులకు అనేకానేకమైన పనులు ఎర్పడి వుంటాయని అనుకోవాలి వానరాలకు సంబంధించినంత వరకు కాళ్ళూ చేతులూ చేసే పనుల్లో ఒకరకమైన వ్యత్యాసం యిప్పటికే మనకు కనపడుతుంది ఇంతకుముందే చెప్పినట్లుగా చెట్లెక్కడంలో కాళ్ళు చేతుల ఉపయోగాలలో భేదం వున్నది నిమ్నజాతి సస్తన జంతువుల ముంజేతుల వలెనే వానరాల చేతులు కూడా ప్రధానంగా ఆహారాన్ని పోగు చేయడానికీ పట్టుకోవడానికీ ఉపయోగపడతాయి చాలా వానరాలు చెట్లపై తమకోసం గూళ్ళను కట్టుకొనేందుకు లేదా చింపాంజీల మాదిరిగా ఎండావానల నుండి రక్షణ కోసం చెట్ల కొమ్మల సందున గొడుగుల మాదిరిగా పైకప్పులను ఎర్పాటు చేసుకొనేందుకూ తమ చేతులను వుపయోగిస్తాయి శత్రువుల

దాడి నుండి ఆత్మరక్షణార్ధం చేతులతో కర్రలను పట్టుకుంటాయి శత్రువుపై కాయలను రాళ్ళను విసురుతాయి బోనుల్లో చిక్కినపుడు మానవులను అనుకరించి నేర్చుకున్న కొన్ని తేలిక పనులను అవి తమ చేతులతో చేస్తాయి మానవునితో ఎక్కువ పోలికవున్న వానరాల అభివృద్ధి చెందని హస్తానికీ లక్షల సంవత్సరాల శ్రమ క్రమంలో అత్యధిక కౌశలాన్ని సంపాదించిన హస్తానికీ మధ్యగల విశేషమైన వ్యత్యాసం యిందులోనే మనకు కనిఒస్తుంది ఎముకల కండరాల సంఖ్యా వాటి సామాన్య నిర్మాణమూ రెండు హస్తాలలోనూ ఒక్క మాదిరిగానే వుంటాయి కాని నిమ్నతమ ఆటవిక మానవుని హస్తం సైతం ఏ వానర హస్తమూ అనుకరించజాలని వందలాది పనులను చేయగలదు మిక్కిలి మోటైన రాతి కత్తిని సైతం ఏ వానర హస్తమూ యింతవరకెన్నడూ తయారు చేయలేదు

అందుకని వానరుడు మానవుడిగా పరివర్తన చెందేటందుకు పట్టిన వేల సంవత్సరాల కాలక్రమంలో మన పూర్వులు తమ చేతులను ఏ తొలిపనులకైతే అనుకూలంగా మలచడాన్ని క్రమంగా నేర్చుకున్నారో ఆ పనులు అత్యంత సరళమైనవిగా వుండి వుండాలి నిమ్నతమ ఆటవిక మానవులు వారిలో కూడా మరింత జంతు స్థితికి పతనమై శారీరకంగా కూడా దిగజారి పోయిన వాళ్ళు సైతం పరివర్తన దశలోవున్న యీ జీవులకన్నా ఎంతో ఉన్నత దశకు చెందివుంటారు రాతి నుంచి మొదటి కత్తిని తయారు చేయటానికి బహుశ మానవ హస్తాలకు ఎంత కాలం పట్టి వుంటుందంటే దానితో సరిపోల్చినపుడు మనకు తెలిసిన చారిత్రక దశ అతి స్వల్పమైనదిగా కనిఒస్తుంది అయితే నిర్ణాయకమైన అడుగు పడింది మానవ హస్తం స్వతంత్రమై తదాదిగా అత్యధిక నైపుణ్యాన్ని అలవరుచు కోగలిగింది ఆవిధంగా సముపార్జించుకున్న అపార సౌలభ్యము తదనంతర తరాలకు వారసత్వంగా సంక్రమించి తరం నుంచి తరానికి అభివృద్ధి చెందింది

ఈ విధంగా మానవ హస్తం కేవలం శ్రమ చేసే అంగమే కాదు అది శ్రమ ఫలితం కూడా ఎప్పటికప్పుడు కొత్తకొత్త పనులకు అనువర్తితమవుతూ వచ్చింది వంశపారంపర్యంగా కండరాలు నరాలు కొంత దీర్ఘకాల పరిణామంలో ఎముకలు కూడా ప్రత్యేకంగా అభివృద్ధి అయినాయి వారసత్వంగా సంక్రమించిన యీ నైపుణ్యాన్ని

వినూత్నమైన అంతకంతకూ సంక్లిష్టమైన పనులలో ఎప్పటికప్పుడు మరలమరలా వినియోగించడంవల్ల మానవ హస్తానికి రఫాయేల్ చిత్రాలు థోర్‌వాల్డ్ సెన్ శిల్పాలు పగనీని* సంగీతంవంటి మహేంద్రజాలం మాదిరి వాటిని సృష్టించగల అత్యున్నతస్థాయి పరిపూర్ణత సిద్ధించింది

అయితే హస్తానికి ప్రత్యేక అస్తిత్వం లేదు సమగ్రమూ అతి సంక్లిష్టమూ అయిన శరీర వ్యవస్థలో అదొక అంగం మాత్రమే ఏదైతే హస్తానికి లాభకరంగా వున్నదో దానివల్లనే మొత్తం శరీరం కూడా లాభపడింది ఇది రెండు విధాలుగా జరిగింది

మొట్టమొదటిది యేమిటంటే డార్విన్ పేర్కొన్న అభివృద్ధి అన్యోన్య సంబంధ నియమం ప్రకారం శరీరం లాభపడింది ఈ నియమం చెప్పేదేమిటంటే ప్రాణి శరీరంలోని వేర్వేరు భాగాల ప్రత్యేక రూపాలు ఎటువంటి సంబంధము లేనట్లు పైకి కనిపించినప్పటికీ ఇతర భాగాల నిర్దిష్ట రూపాలతో అన్ని వేళలా అనుబంధితమై వుంటాయి ఆ రకంగా జీవకణ కేంద్రకాలు లేకుండా ఎర్ర రక్తకణాలను కలిగివుండి తల వెనుక భాగం ద్విముఖ సంధి కీళ్ళు ద్వారా మొదటి వెన్నుపూసతో సంధానితమై వున్న జంతువులు ఎలాంటి మినహాయింపులు లేకుండా తమ ఎల్లలకు పాలివ్వడానికిగాను క్షీర గ్రంధులను కలిగి వుంటాయి అదే విధంగా చీలిక డెక్కలున్న సస్తన జంతువులు నెమరు వేసుకోవడానికి అనువైన క్లిష్ట జీర్ణాశయ వ్యవస్థను విధిగా కలిగి వుంటాయి నిర్దిష్ట రూపాలలో మార్పులు శరీరంలోని యితర భాగాల రూపాలలో మార్పులకు దారితీస్తాయి అయితే తత్సంబంధాన్ని మనం వివరించలేము స్వచ్ఛమైన తెల్లటి రంగువుండి నీలి కళ్ళున్న ఎల్లులు సర్వేసర్వత్రా లేదా యించుమించుగా ఎల్లప్పుడూ చెవిటివిగా వుంటాయి మానవ హస్తం క్రమక్రమంగా

---

★ రఫాయేల్ Raphae సాంటి 1483–1520 – పునర్వికాస దశకు చెందిన గొప్ప ఇటాలియన్ చిత్రకారుడు

థోర్‌వాల్డ్ సెన్ Thorvald Sen బెర్టెల్ 768–1844 – ప్రసిద్ధ డేనిష్ శిల్పి

పగనీని **Pagan n** నికోలో 1782– 840 – గొప్ప ఇటాలియన్ వాయులీన విద్వాంసుడు వాగ్గేయకారుడు

---

పరిపూర్ణత చెందుతుండటమూ అదేస్థాయిలో నిటారుగా నడవటానికి కాళ్ళు అనుకూలం కావడము- ఈ రెండింటి అన్యోన్య సంబంధ నియమం కారణంగా యివి శరీరంలోని యితర భాగాలపై నిస్సందేహంగా ప్రభావాన్ని చూపుతాయి అయితే యీ చర్యను గురించి తగినంత పరిశోధన జరగని కారణంగా దీనిని సాధారణంగా పేర్కొనడమేగాని ప్రత్యేకించి వివరించడం మనకు సాధ్యంకాదు

మరో ప్రధానమైన అంశమేమిటంటే మిగిలిన శరీరంపై హస్తపు అభివృద్ధి కలిగించే ప్రత్యక్ష దృశ్యమాన ప్రభావం మన పూర్వీకులైన నరరూప వానరాలు గుంపులుగా నివసించేవని యింతకుముందే చెప్పుకున్నాము జంతువులన్నిటిలోకి అత్యధిక సామాజిక స్వభావం కలిగిన మానవుడు గుంపులుగా నివసించని తక్షణ పూర్వీకుల నుండి వుద్భవించాడను కోవడం వూహాతీతమైన విషయం హస్తాభివృద్ధితోనూ శ్రమతోనూ ప్రకృతిపై మానవుని ఆధిపత్యం ప్రారంభమైంది నూతనమైన ప్రతి ముందడుగు మానవుని దిఙ్మండలాన్ని విశాలమొనర్చింది ప్రాకృతిక వస్తువులలో యింతవరకు తెలియని కొత్తకొత్త లక్షణాలను మానవుడు నిరంతరాయంగా కనగొంటూ వచ్చాడు మరోవంక శ్రమ అభివృద్ధి అనేది పరస్పర సహకారాన్ని సంయుక్త కృషిని మరింతగా పెంచడం ద్వారా ప్రతివ్యక్తికీ యీ సంయుక్త కృషి ప్రయోజనాన్ని అందుబాటులోకి తీసుకురావటం ద్వారా సమాజ సభ్యులను మరింతగా సన్నిహితులను చేయడంలో తిరుగులేని విధంగా తోడ్పడింది సంక్షిప్తంగా చెప్పాలంటే పరిణామం చెందుతున్న మానవులు ఒకరితో మరొకరు ఎదో చెప్పుకోవలసిన ఆవశ్యకత ఎర్పడింది ఈ ఆవశ్యకత ఒక అవయవాన్ని సృష్టించింది వానరుని అపరిణత కంఠం మూర్ఛనల ద్వారా నెమ్మదిగానే అయినా నిబ్బరంగా పరివర్తన చెందింది ఆ మూర్ఛనల నిరంతరాయమైన మరింత పరిణత మూర్ఛనలను సృష్టించాయి నోటికి సంబంధించిన అవయవాలు క్రమక్రమంగా ఒక్కొక్క శబ్దాన్ని స్పష్టంగా ఉచ్చరించడాన్ని నేర్చుకున్నాయి

జంతువులతో పోల్చి చూసినట్లయితే శ్రమ నుండి శ్రమ క్రమంలోనే భాషోత్పత్తి జరిగిందన్న వివరణ ఒక్కటే సరైనదని రుజువవుతున్నది బాగా అభివృద్ధి చెందిన

జంతువులు సైతం పరస్పరం మాట్లాడు కోవలసిన అతి స్వల్ప ఆవశ్యకతను ఉచ్ఛారణతో కూడిన భాష అవసరం లేకుండానే తీర్చుకోగలవు ప్రాకృతిక అవస్థలో ఎ జంతువు కూడా మాట్లాడ లేకపోవడం లేదా మానవ భాషను అర్థం చేసుకోలేక పోవడం అసౌకర్యంగా వుండదు కాని మనిషి మచ్చిక చేసినపుడు దాని పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా వుంటుంది మానవులతో సహవాస కారణంగా కుక్కలూ గుఱ్ఱాలూ ఉచ్ఛారణతో కూడిన భాషను చక్కగా గుర్తించ గలిగిన శక్తిని పెంపొందించు కున్నాయి ఈ కారణంగా తమ భావ పరిధిని ఎ భాషనైనా గ్రహించడాన్ని అవి తేలికగా నేర్చుకుంటాయి అంతేకాకుండా మనిషిపట్ల ఆప్యాయత కృతజ్ఞతవంటి సంవేదనలను అనుభూతి చెందే సామర్థ్యాన్ని సైతం సంతరించుకున్నాయి ఈ సంవేదనలు పూర్వం వాటికి తెలియవు అటువంటి పెంపుడు జంతువులతో సాన్నిహిత్యమున్న ఎ మనిషైనా పలు సందర్భాలలో మాట్లాడలేని తమ అసమర్థత యిప్పుడు వాటికి అసౌకర్యంగా వున్నట్లు అంగీకరించక తప్పదు దురదృష్టవశాత్తు వాటి స్వరాంగాలు ఒక నిర్దిష్టమైన రీతిలో బాగా అభివృద్ధి చెందిన కారణంగా యీ లోపాన్ని ఎంతమాత్రం సరిదిద్దడానికి వీలుపడదు అయితే తగిన స్వరాంగాలు వున్న సందర్భాల్లో కొన్ని పరిమితుల లోపల యీ అసమర్థత సైతం అదృశ్యమవుతుంది పక్షుల దవడలు మానవుల దవడలకు ఎంతో భిన్నమైనవి అయినప్పటికీ మాట్లాడటం నేర్చుకోగల జీవులు పక్షులు మాత్రమే పక్షులలోకెల్లా అత్యంత వికృత స్వరం కలిగిన చిలకయే వాటిలోకెల్లా బాగా మాట్లాడగలదు చిలుక తను చెప్పేదాన్ని అర్థం చేసుకోలేదన్న అభ్యంతరాన్ని యిక్కడెవరూ తేగూడదు చిలుక తాను నేర్చిన మాటలను పదేపదే వల్లిస్తూ గంటల కొద్దీ ఎకబిగిన విరామం లేకుండా వాగుతూ వుంటుంది మాట్లాడటం ద్వారానూ మానవులతో కలసిమెలసి వుండటం ద్వారానూ కలిగే సంతోషం కోసమే అది అలా చేస్తుందన్న మాట నిజమే కాని భావ సముదాయపు పరిమితుల లోపల తను చెప్పేదాన్ని అర్థం చేసుకోవడాన్ని కూడా అది నేర్చుకోగలదు ఎదైనా ఒక చిలుకను చేరదీసి దానికి తిట్లను వాటి అర్థాన్ని గ్రహించగలిగే మాదిరిగా నేర్పండి ఉష్ణ దేశాల నుంచి తిరిగి వచ్చే నావికులకు ఇదొక పెద్ద వినోదం ఒక్కసారి దానిని వేధించి చూడండి బెర్లిన్ పండ్ల వ్యాపారిలా అదికూడా తిట్లనూ శాపనార్థాలనూ

సరిగ్గానే వుపయోగిస్తున్నదన్న విషయం మనకు తెలుస్తుంది అలానే చిరుతిళ్ళను యాచించేటపుడు కూడా దీనిని మీరు గ్రహించగలరు

మొదట శ్రమ దాని తరువాత దానితోపాటు మాట- ఇవి రెండూ అత్యంత ముఖ్యమైన ప్రేరకాలు వీటి ప్రభావంతో వానరుని మెదడు క్రమంగా మానవుని మెదడుగా మారింది ఈ రెండింటికీ మధ్య ఎంతగా పోలిక వున్నప్పటికీ మానవుని మెదడు వానరుని మెదడుకన్నా చాలా పెద్దది ఎంతో పరిపూర్ణమైనది మెదడు అభివృద్ధితోపాటు దానికి అత్యంత సన్నిహిత అంగాలైన జ్ఞానేంద్రియాలు అభివృద్ధి చెందాయి వాక్‌శక్తి క్రమాభివృద్ధి చెందడంతోపాటు దానికి అనుగుణంగా శ్రవణేంద్రియం తప్పని సరిగా సంస్కారాన్ని పొందుతుంది ఇదే విధంగా మెదడు అభివృద్ధితోపాటే సకల జ్ఞానేంద్రియాలు సంస్కారాన్ని పొందాయి మనిషికన్నా గద్ద ఎక్కువ దూరం చూడగలదు కాని వస్తువులలోని సూక్ష్మ వివరాలను గద్ద కన్నుకన్నా మనిషి కన్ను ఎక్కువగా గ్రహించగలదు మనిషికన్నా కుక్కకు వాసనలను పసిగట్టే శక్తి అనేక రెట్లు ఎక్కువ వుంటుంది కాని మనిషి గర్తుపట్టగల వాసనలలో శతాంశాన్ని కూడా కుక్క అనుభూతి చెందలేదు వివిధ వస్తువులను తెలిపే నిర్దిష్ట గుర్తులను మానవుడు గ్రహించగలడు అతి మొరటైన ప్రాథమిక రూపంలో సైతం వానరునికి దాదాపుగా లేదని చెప్పటానికి వీలైన స్పర్శజ్ఞానం మానవుని హస్తపు అభివృద్ధితో పాటు కేవలం శ్రమ ద్వారా మాత్రమే అభివృద్ధి చెందింది

మెదడు దానికి అనుబంధించి వున్న జ్ఞానేంద్రియాలు అభివృద్ధి చెందుతూ వుండటం అంతవరకు చైతన్యాన్ని సంతరించు కోవటం వివిధ పరిణామాలను విడమర్చి చూడగల శక్తి వివేచనా శక్తి పెరుగుతూ వుండటం శ్రమపైనా భాషపైనా అవి చూపే ప్రభావం కలసి శ్రమ భాష మరింతగా అభివృద్ధి చెందేటందుకు నిత్య నూతనంగా ప్రేరణనిస్తూ వచ్చాయి మానవుడు అంతిమంగా వానరుని నుంచి విడివడే నాటికి యీ అభివృద్ధి ముగింపు దశకు చేరుకోలేదు పైగా ముందుకు సాగింది విభిన్న ప్రజా సమూహాలలో విభిన్న కాలాల్లో యీ అభివృద్ధి స్థాయీ దిశా భిన్నభిన్నంగా వుండి వుండవచ్చు అక్కడక్కడ స్థానిక లేదా తిరోగమన కారణంగా యీ ప్రగతి క్రమం భంగపడి

వుండవచ్చునేమోగాని మొత్తంమీద యీ అభివృద్ధి యితోధికంగా శక్తివంతంగా ముందుకు సాగింది పూర్ణ వికసిత మానవుని ఆవిర్భావంతోపాటు ఒక కొత్త అంశం అంటే సమాజం ఉనికిలోకి రావడంతో యీ పురోగతికి ఒకవైపున ప్రబల ప్రేరణ లభించడమేకాక మరోవైపున అనేక నిర్ధిష్ట దిశల్లో మార్గ నిర్దేశనం లభించింది

చెట్లెక్కే వానరాల నుంచి మానవ సమాజం ఆవిర్భవించటానికి లక్షల సంవత్సరాలు గడచి పోయాయి మనిషి జీవితంలో ఒక్క క్షణం ఎంతటిదో భూమి చరిత్రలో యీ కాలం అంత స్వల్పమైనది * అయితేనేం చిట్టచివరకు మానవ సమాజం అవతరించింది వానర సమూహానికీ మానవ సమాజానికీ మధ్య కనిపించే మౌలిక వ్యత్యాసం ఎమిటి? ఆ వ్యత్యాసం శ్రమ భౌగోళిక పరిస్థితులవల్ల కానీయండి లేదా పొరుగున వున్న యితర గుంపుల ప్రతిఘటనవల్ల కానీయండి యీ వానర సమూహం తనకు నిర్ధేశితమైన ప్రాంతంలో తింటూ తిరుగుతూ వుంటుంది ఆహారం లభించే కొత్త ప్రాంతాల కోసం ఇవి వలసలను పోరాటాలను సాగించాయి తనకు తెలియకుండానే తన మల మూత్రాదులచే నేలను సారవంతం చేయడం మినహా ఆ కొత్త ఆహార క్షేత్రాలలో సహజంగా లభించిన వాటిని మించి యీ గుంపు మరేమీ ఉత్పన్నం చేయలేక పోయేది ఆహారం లభించే ప్రాంతాలన్నీ ఆక్రమణ అయిన తరువాత వానర జనాభా యిక వృద్ధి చెందలేక పోయేది మహా అయితే వాటి సంఖ్య యధాతధంగా వుండిపోయేది అయితే అన్ని జంతువులు చాలా ఆహారాన్ని వృధా చేస్తాయి దానికితోడు మున్ముందు ఆహారాన్ని యివ్వగల మొక్కలను అంకుర దశలోనే నాశనం చేస్తాయి మరో సంవత్సరంలో ఎల్లలను కనే ఆడజింకను వేటగాడు చంపడు అందుకు భిన్నంగా తోడేలు దాన్ని చంపేస్తుంది గ్రీసులోని మేకల మందలు ఎమాత్రం దట్టంగా పెరగని పొదలను మేసివేసి ఆ దేశంలోని

---

★ భూమిపైన మొక్కలు జంతువులు జీవించడానికి వీలుగా భూమి చల్లబడిన నాటి నుండి *10* కోట్ల సంవత్సరాలకు కాస్త ఎక్కువగా గడచివుంటుందని యీ రంగంలో ప్రామాణికుడైన ప్రముఖ విద్వాంసుడు సర్ విలియం థామ్సన్ అంచనా వేశాడు- ఎంగెల్స్ వివరణ

---

కొండలను బోడి చేశాయి జంతువుల యీ కొల్లగొట్టే ఆర్థిక వ్యవస్థ మామూలుకు భిన్నమైన ఆహారానికి అవి అలవాటు పడటం తప్ప గత్యంతరంలేని స్థితిని తెచ్చిపెట్టి జంతుజాతి క్రమ పరివర్తనలో ఒక ప్రముఖ పాత్రను వహిస్తుంది పైన చెప్పిన స్థితి మూలకంగా వాటి రక్తం విభిన్నమైన రసాయనిక సంయోజనను సంతరించుకుంటుంది మొత్తం శరీరతత్వం క్రమంగా మారిపోతుంది మరోవంక యీ నూతన పరిస్థితిని తమకుతాము సర్దుబాటు చేసుకోలేని జంతు జాతులు నశించి పోతాయి మన పూర్వులు వానరదశ నుంచి మానవదశకు పరివర్తన చెందడంలో యీ కొల్లగొట్టే ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన పాత్ర వున్నదనటంలో సందేహం లేదు తెలివితేటలలోనూ సర్దుబాటు శక్తిలోనూ యితరమైన వాటికన్నా బాగా అభివృద్ధి చెందిన ఒక జాతి వానరాలలో యీ కొల్లగొట్టే ఆర్థిక వ్యవస్థ ఆహారార్థం వాడే మొక్కల సంఖ్యలో నిరంతరాయమైన పెరుగుదలకూ తిండి కోసం వాడే మొక్కలలో అంతకంతకూ ఎక్కువ ఖాద్యభాగాల వినియోగానికీ దారితీసి వుండాలి క్లుప్తంగా చెప్పాలంటే ఆహారంలో వైవిధ్యం పెరిగి పోయింది శరీరంలోకి ప్రవేశించే పదార్థాలు కూడా వైవిధ్యభరితమయ్యాయి వానరుడు నరుడుగా పరివర్తన చెందేటందుకు అవసరమైన రసాయనిక మూలాధారాలను యివే కల్పించాయి అయితే సరైన అర్థంలో యిదంతా శ్రమ కాదు పనిముట్ల తయారీతో శ్రమ మొదలవుతుంది ఈనాడు మనకు దొరికిన అత్యంత పురాతనమైన పనిముట్లు ఏమిటి? ప్రాగైతిహాసిక మానవుడి గృహోపకరణాలలో మనకు లభించిన వాటినీ అత్యంత ప్రాచీనమైన ప్రజా సమూహాల అదేవిధంగా ఈనాటి అత్యంత ఆటవికుల జీవిత విధానాన్ని అనుసరించి అత్యంత పురాతనమైన పనిముట్లని చెప్పగలిగినవి ఏమిటి? ఇవి వేటకు చేపలు పట్టటానికీ పనికొచ్చే సాధనాలే వీటిలో వేట సాధనాలు ఆయుధాలుగా కూడా వుపయోగపడేవి వేట చేపలు పట్టటం సాగుతున్నాయంటే తత్పర్యవసానంగా మానవుడు శుద్ధ శాకాహార వినియోగం నుండి మాంసాహారానికి మారివుండాలి వానరుడు నరుడిగా పరివర్తన చెందే క్రమంలో యిది మరొక ముఖ్యమైన ఘట్టం మాంసాహారంలో శరీరపు ఉపచయాపచయ క్రియ కు అవసరమై న అత్యంతావశ్యకమై న పదార్థాలన్నీ యించుమించుగా తయారైన స్థితిలోనే వున్నాయి తన్మూలంగా జీర్ణక్రియకు కావలసిన

వ్యవధి తగ్గటమే కాకుండా మొక్కల్లో వలెనే మానవ శరీరంలో జరిగే యితర ప్రక్రియలకు అవసరమైన సమయం కూడా తగ్గింది తద్వారా జంతు జీవితపు- ఆ మాటకు సరైన అర్థంలో- క్రియాశీలమైన అభివ్యక్తీకరణకు అవసరమైన అధిక సమయం పదార్థం వాంఛా లభించాయి మానవుడు యేమేరకైతే వృక్ష జగత్తుకు దూరమవుతూ వచ్చాడో ఆమేరకు జంతువుకన్నా ఉన్నత దశకు పోయాడు మాంసంతోపాటు శాకాహారానికి అలవాటు పడటంతో అడవి పిల్లులు కుక్కలు మనిషికి సేవకులుగా మారినట్లే శాకాహారంతో పాటు మాంసాహారానికి అలవాటు పడటంతో పరిణతి చెందుతున్న మానవునికి దేహదారుఢ్యమూ స్వాతంత్ర్యమూ విశేషంగా చేకూరాయి అయితే మాంసాహార ప్రభావం అన్నిటికన్నా అధికంగా మెదడుపైన పడింది ఇప్పుడది తన పోషణకూ అభివృద్ధికీ అవసరమైన పదార్థాలను మరింత అధికంగా నిరంతరాయంగా పొందనారంభించింది తత్కారణంగా అది తరాన్నుంచి తరానికి మరింత వేగంగానూ సంపూర్ణంగానూ అభివృద్ధి చెందగలిగింది శాకాహారులకు సముచితమైన గౌరవం యిస్తూనే మాంసాహారం లేకుండా మానవావిర్భావం జరగలేదని చెప్పాల్సి వుంటుంది మాంసాహారమన్నది మనకు తెలిసిన ప్రజా సమూహాలన్నింటిలోనూ ఎదో ఒక కాలంలో నరభక్షణకు దారి తీసిందన్నది ఇటీవల పదో శతాబ్దం వరకు బెర్లినర్ల పూర్వీకులు అయిన వెలితాబియన్లు లేదా విల్జియన్లు తమ తలిదండ్రులను చంపి తినేవారు మనకీనాడు ముఖ్యమైన విషయం కాదు

మాంసాహారం రెండు నిర్ణయాత్మకమైన కొత్త ముందడుగులకు దారితీసింది మొదటిది నిప్పు వుపయోగంలోకి వచ్చింది రెండవది పశుపాలన ప్రారంభమైంది మొదటిదాని పర్యవసానంగా ముందే సగం జీర్ణమైందని చెప్పదగిన ఆహారం నోటికి అందటంతో జీర్ణ ప్రక్రియ క్రమం యితోధికంగా సులభమైంది రెండవదాని కారణంగా వేటకు తోడు మాంసపు సరఫరాకు మరింత క్రమబద్ధమైన కొత్త వనరు ఆవిష్కృతమై తద్వారా సమృద్ధిగా మాంసం లభించే వీలు కలిగింది అంతేకాకుండా మాంసమంత విలువ కలిగిన ఒక నూతన ఆహార పదార్థమైన పాలను పాల వుత్పత్తులను సమకూర్చింది

ఆ విధంగా యీ రెండు ముందడుగులు వాటంతటవే మానవ విమోచనానికి క్రొత్త సాధనాలు అయ్యాయి మానవుడు సమాజము అభివృద్ధి చెందటంలో యీ రెండింటిలో విశేషమైన ప్రాముఖ్యం వున్నప్పటికీ వాటి పరోక్ష పర్యవసానాల గురించి చర్చించడానికి యిక్కడ పూనుకుంటే అసలు విషయం నుంచి చాలా దూరం వెళ్ళినట్లవుతుంది

తినదగినదల్లా తినటం నేర్చుకున్నట్లే ఎ శీతోష్ణస్థితిలోనైనా నివసించడాన్ని మానవుడు నేర్చుకొన్నాడు ఇతర జంతువులు (పెంపుడు జంతువులు క్రిమి కీటకాలు తమకు తాముగా కాక మానవుని అనుసరించి అన్నిరకాల శీతోష్ణస్థితులకు అలవాటు పడ్డాయి ఎల్లప్పుడూ వేడిగా వుండే వాతావరణంతో కూడిన తన తొలి నివాస స్థానం నుండి మానవుడు చలి ప్రాంతాలకు అంటే ఎక్కడైతే సంవత్సర కాలం వేసవిగానూ చలికాలంగానూ విభజితమైవుందో ఆ ప్రాంతాలకు తరలడంతో కొత్త అవసరాలు తలయెత్తాయి చలినుండీ తేమ నుండీ రక్షణకై ఇల్లూ దుస్తులూ అవసరమయ్యాయి ఆ కారణంగా శ్రమకు సంబంధించిన నూత్న రంగాలు ఆవిర్భవించాయి తత్పర్యవసానంగా కొత్తరకం కార్యకలాపాలు ఆరంభమయ్యాయి అవి జంతువుల నుండి మనిషిని అంతకంతకూ ఎక్కువగా వేరు చేశాయి

ప్రతి ఒక వ్యక్తిలోనే కాకుండా సమాజంలో కూడా చేతులు స్వరాంగాలు మెదడు సంయుక్తంగా పనిచేయడం వలన మానవులు అంతకంతకూ సంక్లిష్ట కార్యాలను నిర్వహించ గలిగారు అంతకంతకూ మహోన్నతములైన లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించగలిగారు తరాలు మారిన కొలదీ మానవశ్రమ పూర్వపు దానికి భిన్నమూ మరింత పరిపూర్ణమూ మరింత వైవిధ్యపూరితమూ అయింది వేటకు పశుపాలనకు తోడు వ్యవసాయం కూడా మొదలైంది అటు తరువాత నూలు వడకడం బట్టలు నేయడం కమ్మరి పని కుమ్మరి పని నౌకాయానం వచ్చాయి వర్తకం చేతి పనులతో పాటు చివరకు కళలు విజ్ఞాన శాస్త్రము ఆవిర్భవించాయి తెగలు జాతులుగా రాజ్యాలుగా పరిణతి చెందాయి చట్టమూ రాజకీయాలు వుత్పన్నమయ్యాయి వాటితో పాటు మానవుని మనస్సులో మానవుని అస్తిత్వపు ఊహాత్మక ప్రతిబింబమైన మతం తలెత్తింది మొదట

మనోత్పాదితాలుగా తోచి మానవ సమాజాలపై ప్రాబల్యం వహించినట్లు కనిపించిన యీ ప్రతిబింబాలన్నింటికీ ముందు శ్రమించే హస్తాల సాధారణ వుత్పాదితాలు వెనకబడి పోయాయి సమాజాభివృద్ధి అతి ప్రారంభం దశలోనే ఉదాహరణకు ఆదిమ కుటుంబంలోనే శ్రమకు సంబంధించి పథకాన్ని వేసుకున్న మనసు ఆ శ్రమ నిర్వహణకు యితరుల చేతులను వినియోగింప చేయగలిగింది నాగరికత శీఘ్రపురోగమన ఘనత అంతా మనస్సుకూ మెదడు అభివృద్ధి కార్యకలాపాలకూ ఆపాదితమైంది అవసరాలకు ఎవిధంగా చూచినా యివి మనసులో ప్రతిబింబిస్తాయి చైతన్యం ద్వారా గ్రహించటం జరుగుతుంది మారుగా ఆలోచనలే తమ చర్యలకు మూలమని చెప్పడానికి మనుషులు అలవాటు పడ్డారు కాగా కాలక్రమేణా ప్రత్యేకించి ప్రాచీన ప్రపంచం పతనమైన నాటి నుంచీ మానవుల మనస్సులపై ప్రాబల్యం వహించిన భావవాద దృక్పథం ఆవిర్భవించింది ఈ భావవాద దృక్పథం యీ నాటికీ మనస్సులను యెంతగా ప్రభావితం చేస్తున్నదంటే డార్విన్ ఆలోచనా సరళికి చెందిన అత్యంత భౌతికవాద విజ్ఞాన శాస్త్రజ్ఞులు సైతం యీనాటికీ మానవ ఆవిర్భావాన్ని గురించి స్పష్టమైన అభిప్రాయాన్ని ఎర్పరచు కోలేక పోతున్నారు ఈ భావవాద ప్రభావం కారణంగా మానవావిర్భావంలో శ్రమ నిర్వహించిన పాత్రను గుర్తించలేక పోతున్నారు

ఇంతకుముందే పేర్కొన్నట్లుగా జంతువులు తమ కార్యకలాపాల ద్వారా మానవులంతగా కానప్పటికీ మానవుల వలెనే పరిసరాలను మారుస్తాయి మనం యింతకుముందే చూసినట్లు పరిసరాలలో అవి తెచ్చిన మార్పులు తిరిగి వాటిని మారుస్తాయి ప్రకృతిలో యే ఒక్కటీ మిగిలిన వాటితో సంబంధం లేకుండా జరగదు ప్రతి ఒక్కటీ మరో దానిని ప్రభావితం చేస్తుంది ఇతరంగా వున్న ప్రతి ఒక్కదాని ద్వారా తాను ప్రభావితమవుతుంది ఈ బహుముఖ చలనాన్ని పరస్పర క్రియ ప్రతి క్రియను చాలా వరకు విస్మరించిన కారణంగానే మన ప్రకృతి విజ్ఞాన శాస్త్రజ్ఞులు అత్యంత సామాన్య విషయాలను సైతం సుస్పష్టంగా గ్రహించలేక పోతున్నారు గ్రీసులోని అడవులు తిరిగి పెరగకుండా మేకల మందలు ఎవిధంగా నిరోధించాయో పైన చూశాము సెయింట్

హెలినా ద్వీపంలోకి మొట్టమొదటిగా అడుగు పెట్టిన వారు తమతో పాటే తీసుకు వెళ్ళిన మేకలు పందులూ ఆ ద్వీపంపైనగల ప్రాచీన వృక్ష సంతతిని పూర్తిగా నిర్మూలించి కొంతకాలం తరువాత అక్కడికొచ్చిన నావికులు వలసదారులు తమతో తెచ్చిన మొక్కల వ్యాప్తికి ప్రాతిపదికను సిద్ధం చేశాయి కాని జంతువులు తమ పరిసరాలపై చిరకాల ప్రభావాన్ని నెరపుతున్నాయంటే అవి అనుద్దేశ పూర్వకంగా మాత్రమే అలా చేస్తున్నాయి కాగా ఆ జంతువులకు సంబంధించినంత వరకు యిది యాదృచ్ఛికమే అయితే మానవులు జంతువుల నుండి మరింతగా దూరమయ్యే కొద్దీ ప్రకృతిపై వారు చూపే ప్రభావం ముందుగా ఆలోచించుకున్నదై వుంటుంది ముందుగానే నిర్దేశించుకున్న నిర్దిష్ట లక్ష్యాలను చేరటానికి వేసుకున్న నిర్దిష్ట చర్యలుగానే వుంటాయి తానేమి చేస్తున్నదీ తెలియకుండానే జంతువు ఒక ప్రాంతంలోని మొక్కమొటిమలను సర్వనాశనం చేస్తుంది మనిషి కూడా మొక్కామొటిమలను నిర్మూలిస్తాడు కాని తత్కారణంగా ఖాళీయైన భూమిలో పంటలిచ్చే విత్తనాలు నాటడానికీ లేక చెట్లను ద్రాక్ష తీగలను నాటడానికీ అతనలా చేస్తాడు ఇవి యెన్నో రెట్లు అధిక ఫలసాయాన్ని యిస్తాయన్న ఎరుకతోనే అలాచేస్తాడు ఉపయోగకరమైన మొక్కలనూ పెంపుడు జంతువులనూ ఒక దేశం నుంచి మరో దేశానికి తరలించి ఆ రకంగా మొత్తం ఖండాలలోని వృక్ష జంతు జాతులనే మార్చి వేస్తాడు మానవ హస్తం ద్వారా కృత్రిమోత్పత్తి పద్ధతులలో మొక్కలు జంతువులు ఎంతగా మారిపోతాయంటే వాటిని గుర్తు పట్టడం కూడా కష్టమే నేటి మన ధాన్యపు రకాలకు మూలమైన అడవి మొక్కలేమిటో కనుగొనడానికై యీనాటికీ వ్యర్థ ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి ఏ వన్య మృగాల నుంచి యిప్పటి రకరకాల కుక్క జాతులూ గుర్రపు జాతులూ ఆవిర్భవించాయన్నది యీనాటికీ కొంత వివాదాస్పద విషయంగానే వున్నది

జంతువులు ఒక పథకం ప్రకారం పూర్వాలోచితమైన పద్ధతిలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగివున్నవనే విషయంలో మనకు ఎలాంటి సందేహమూ లేదని వేరే చెప్పనవసరం లేదు తద్విరుద్ధంగా ఎక్కడైతే సజీవ అల్బుమెన్ అయిన జీవ పదార్థం అస్తిత్వంలో వుంటుందో ప్రతిక్రియ జరుపుతూ వుంటుందో అంటే నిర్దిష్టమైన బాహ్య

ప్రేరణల కారణంగా అత్యంత సరళమైనదే అయినా నిశ్చితమైన కదలికలను సాగిస్తుందో అక్కడల్లా ఒక పథకంతో కూడిన కార్యాచరణ పద్ధతి సూక్ష్మరూపంలో కనిపిస్తుంది నాడీకణం మాట అటుంచి యింకా జీవకణమే లేనిచోట సైతం అటువంటి ప్రతిక్రియ వుండనే వుంటుంది జంతువులలో నాడీ వ్యవస్థ ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ఆ స్థాయిలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణను కొనసాగించే సామర్థ్యం వుంటుంది స్తన్య జంతువులలో యీ శక్తి బాగా వున్నత స్థాయిని చేరుకుంటుంది ఇంగ్లండులో గుంట నక్కలను వేటాడేటపుడు ఒక విశేషాన్ని గమనించవచ్చు తనను తరిమే వేటకాండ్ర నుండి తప్పించు కొనడానికై ఆ ప్రదేశానికి సంబంధించిన తన అద్భుత పరిజ్ఞానాన్ని అది వుపయోగిస్తుంది నేలకు సంబంధించిన అనుకూల లక్షణాలను బాగా యెరిగివున్న గుంటనక్క తన జాడను కుక్కలు పసిగట్టకుండా వాటినన్నిటినీ ఎంతో అమోఘంగా వుపయోగించుకుంటుంది మానవ సహవాస ఫలితంగా బాగా అభివృద్ధి చెందిన మన పెంపుడు జంతువులు మన ఎల్లలు ఏ స్థాయిలో జిత్తులమారి పనులు చేస్తారో సరిగ్గా ఆ స్థాయిలోనే జిత్తులమారి పనులు చేస్తాయి దీనికి కారణం ఏమిటంటే తల్లి గర్భంలోని మానవ ఎండపు అభివృద్ధి దశ ఏవిధంగా అయితే లక్షలాది సంవత్సరాల క్రమంలో క్రిముల నుంచి మన జంతు పూర్వీకుల శారీరకాభివృద్ధి చరిత్రకు పునరావృతియో అదేవిధంగా మానవ శిశువు మానసికాభివృద్ధి అదే పూర్వీకుల కనీసం యిటీవలి పూర్వీకుల మేధోసంపద అభివృద్ధి యొక్క సంక్షిప్త పునరావృత్తి మాత్రమే అయితే యీ జంతువుల ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ మొత్తం కూడా ప్రకృతిపైన వాటి యిచ్ఛా ముద్రను వేయలేక పోయింది ఆ ఘనత మానవునికి మాత్రమే దక్కింది

క్లుప్తంగా చెప్పాలంటే జంత వు కేవలం తన బాహ్య ప్రకృతిని వినియోగించుకుంటుంది కేవలం తన ఉనికి ద్వారా దానిలో మార్పులు తెస్తుంది కాని మనిషి, తాను కావించే మార్పుల ద్వారా ప్రకృతి తన ప్రయోజనాలను నెరవేర్చేలా

చేసుకుని దానిపై ఆధిపత్యాన్ని చలాయిస్తాడు ఇదే మనిషికీ యితర జంతువులకూ మధ్యవున్న చిట్టచివరిదైన అతిముఖ్యమైన భేదం మళ్ళీ చెప్పాలంటే శ్రమే యీ భేదాన్ని తెచ్చిపెట్టింది ★

ఎదియేమైనప్పటికీ ప్రకృతిపై మానవ విజయాలను చూసి మనలను మనం అతిగా పొగడు కోనవసరం లేదు ఎందుకంటే అటువంటి ప్రతి ఒక్క విజయానికి ప్రకృతి మనపై పగ తీర్చుకుంటుంది ప్రతి విజయమూ మొదటిసారి మనం ఆశించిన ఫలితాలను కలిగిస్తుందన్న మాట నిజమే కాని రెండవసారి మూడవసారి అది పూర్తిగా భిన్నమైన ఆశించని ఫలితాలను తరచుగా మొదటిదానిని తుడిచి పెట్టేసే వాటిని కలిగిస్తుంది మెసపొటేమియా గ్రీస్ ఆసియా మైనర్లలోనూ యితర చోట్లా సాగుభూముల కోసం అడవులను నిర్మూలించిన జనం అడవులతో పాటు తేమను గ్రహించి నిల్వ చేసే కేంద్రాలను నాశనం చేయడం ద్వారా ఆయా దేశాలలో ప్రస్తుతమున్న దౌర్భాగ్య స్థితికి తాము బీజాలు వేస్తున్నట్లు కలలో కూడా అనుకొని వుండరు ఆల్ప్సు పర్వత ప్రాంతపు ఇటాలియన్లు దక్షిణ చరియలపైన గల పైన్ అడవులను ఇవి ఉత్తర చరియలలో సురక్షితంగా వున్నాయి పూర్తిగా కొట్టి వేసినప్పుడు తాము ఆ విధంగా చెయ్యడంవల్ల తమ ప్రాంతంలో పాడి పరిశ్రమను సమూలంగా నిర్మూలిస్తున్నామన్న సంగతి వారికి సూచనప్రాయంగా కూడా తెలియదు ఈ విధంగా చెయ్యడం ద్వారా ఎడాదిలో ఎక్కువ కాలం కొండ చరియలలో నీరు లేకుండా చేసున్నామని వర్షాకాలంలో మైదానాలపైకి మరింత భయంకరమైన వరదలు వచ్చే అవకాశాన్ని కల్పిస్తున్నామని వారికి చూచాయగా కూడా తెలియదు ఐరోపాలో బంగాళా దుంపలను వ్యాపింప చేసిన వారికి యీ ఎండి దుంపలతోపాటు తాము గండమాల వ్యాధిని సైతం వ్యాపింప చేస్తున్నామన్న సంగతి తెలియదు ఈ విధంగా ప్రకృతిపై మన శాసనం ఎ విదేశీ జాతిపైనో ఒక విజేత శాసనం మాదిరిగా చలామణీ కాదని అదేదో ప్రకృతికి వెలుపలగల వ్యక్తి అమలు

---

★ రాతప్రతి మార్జిన్‌లో వున్న గమనిక Ve ed ung (మెరుగుదల - సం

---

జరిపే శాసనం వంటిది కాదనీ అందుకు భిన్నంగా రక్త మాంసాలనూ మెదడునూ కలిగిన మనం ప్రకృతికి చెందిన ప్రాణులమేనని మన అస్తిత్వం దాని మధ్యనేనని ప్రకృతి నియమాలను తెలుసుకుని వాటిని సరిగా వర్తింప చేయగల సామర్థ్యాన్ని కలిగి వుండటంలోనే దానిపైన మన ఆధిపత్యమంతా యిమిడి వుందనీ మిగిలిన ప్రాణులకన్నా మన ఆధిక్యత యిందులోనే వుందనీ అడుగడుగునా మనకు గుర్తు చెయ్యబడుతున్నది

వాస్తవానికి రోజులు గడిచే కొలదీ ఈ నియమాలను మనం మరింత బాగా అర్థం చేసుకుంటూ ప్రకృతి సహజ క్రమంలో మన జోక్యంవల్ల కలిగే తక్షణ ఫలితాలనూ దీర్ఘకాల ఫలితాలనూ గ్రహిస్తూ వచ్చాము ప్రత్యేకించి ప్రస్తుత శతాబ్దంలో ప్రకృతి విజ్ఞాన శాస్త్రాల మహత్తర పురోగమనానంతరం మునుపటికన్నా యిప్పుడు మనం కనీసం మన రోజువారీ ఉత్పత్తి కార్యకలాపాల దీర్ఘకాలిక ఫలితాలను సైతం గ్రహించి తత్కారణంగా వాటిని అదుపులో పెట్టగల స్థితిలో వున్నాము అయితే ఈ సామర్థ్యం ఎంత ఎక్కువగా పెరిగితే అంత ఎక్కువగా మనుషులు ప్రకృతితో తమ ఏకత్వాన్ని అనుభూతి చెందడమేకాక దానిని గ్రహిస్తారు అప్పుడు ఐరోపాలో ప్రాచీన యుగానంతరం తలయెత్తి క్రైస్తవ మతంలో అత్యధికంగా వివరించిన మనస్సు-పదార్థం మానవుడు-ప్రకృతి ఆత్మ-శరీరం పరస్పరం భిన్నమైనవంటూ చెప్పిన అర్థరహిత అసహజ భావన అంత ఎక్కువగా అసంభావ్యమవుతుంది

ఉత్పత్తి రంగంలో మన కార్యకలాపాల అత్యంత సుదూర సహజ ఫలితాలను ఎలా అంచనా వేయాలో కొద్దిపాటిగానైనా నేర్చుకొనడానికిగాను మనకు వేల సంవత్సరాల శ్రమ అవసరమైంది అయితే యీ కార్యకలాపాలు అత్యంత సుదూర సామాజిక ఫలితాలను అంచనా వేసే పని మరింత కష్టతరమైంది బంగాళా దుంపల వ్యాప్తి గురించీ దానితోపాటే వ్యాపించిన గండమాల వ్యాధి గురించి యింతకుముందే పేర్కొన్నాము సమస్త దేశాలలోని శ్రామికులు కేవలం బంగాళా దుంపలనే ఆహారంగా

తీసుకోవడం మూలంగా ఆయా దేశాలలోని ప్రజాసామాన్యం యొక్క జీవిత పరిస్థితులపై ఎటువంటి ఫలితం పడుతుందో చూస్తే యీ గండమాల వ్యాధి లెక్కలోకే రాదు 1847లో ఐర్లెండులో బంగాళా దుంపకు వచ్చిన తెగులు మూలకంగా వచ్చిన కరువు బంగాళా దుంపలను మాత్రమే ఆహారంగా గలిగిన పది లక్షలమంది ఐరిష్ వారిని వల్లకాటికి చేర్చింది మరో 20 లక్షలమంది ఐరిష్‌వారు సముద్రాలు దాటి వలసపోయే దుస్థితిని కల్పించింది అరబ్బులు సారాయి కాచడాన్ని నేర్చుకున్నపుడు అలా చెయ్యడం ద్వారా అప్పటికింకా కనుగొనని అమెరికా ఖండపు ఆదిమవాసుల భావి నిర్మూలనానికి ప్రధానాయుధాల్లో ఒకదాన్ని తాము కనిపెట్టామన్న సంగతిని చూచాయగానైనా వారి బుర్రలకు తట్టివుండదు తర్వాత కొలంబస్★ యీ అమెరికాను కనుగొన్నపుడు ఆ పని చెయ్యడం ద్వారా తాను ఐరోపాలో ఎన్నడో రూపుమాసిన బానిసత్వానికి పునరుజ్జీవనాన్ని కల్గిస్తున్నట్లుగానీ నీగ్రో బానిస వ్యాపారానికి ప్రాతిపదిక వేస్తున్నట్లుగానీ అతనికి తెలియదు 17 18 శతాబ్దాలలో ఆవిరి ఇంజన్‌ను కనుగొనడానికి కృషిచేసిన వారికి మరే యితర సాధనంకన్నా తాము సృష్టిస్తున్న యీ సాధనం ప్రపంచ పరివ్యాప్తంగా సామాజిక సంబంధాల్లో విప్లవాత్మకమైన మార్పును తేబోతున్నదన్న సంగతి తెలియదు ప్రత్యేకించి ఐరోపాలో సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించడం ద్వారానూ అత్యధిక సంఖ్యాకులను ఆస్తి హీనులను చెయ్యడం ద్వారానూ ఈ పరికరం మొట్టమొదట బూర్జువా వర్గానికి సామాజిక రాజకీయ పెత్తనాన్ని కట్టబెట్టే విధిని నిర్వర్తిస్తుంది కాని తర్వాత ఎ వర్గ పోరాటమైతే బూర్జువా వర్గాన్ని కూలదొయ్యడంతో సమస్త వర్గ వైరుధ్యాలను రద్దు చెయ్యడంతో మాత్రమే ముగియగలదో అటువంటి వర్గ పోరాటాన్ని బూర్జువా వర్గానికీ శ్రామిక వర్గానికీ

---

★ కొలంబస్ Co umbu క్రిస్టఫర్ 145 - 506 - గొప్ప సముద్ర యాత్రికుడు 492లో అమెరికాను కనుగొన్నాడు జెనీవాలో జన్మించాడు స్పెయిన్‌లో కొలువు చేశాడు - సం

మధ్య తెచ్చి పెడుతున్నది కాని యీ రంగంలో సైతం సుదీర్ఘమూ తరచుగా కఠోరమూ అయిన అనుభవం ద్వారానూ చారిత్రక విషయ సామాగ్రిని పోగుచేసి విశ్లేషించడం ద్వారానూ మన సామాజికోత్పత్తి కార్యకలాపాల పరోక్ష మరింత దీర్ఘకాలిక సామాజిక ఫలితాలను స్పష్టంగా చూడటాన్ని క్రమంగా నేర్చుకుంటున్నాం ఈ విధంగా యీ ఫలితాలను సైతం అదుపులో పెట్టి నియంత్రితం చేసే అవకాశం మనకు లభిస్తుంది

అయితే యీ నియంత్రణకు కార్యరూపమివ్వడానికి కేవలం జ్ఞానమొక్కటే సరిపోదు అందుకుగాను యిప్పటిదాకా అమల్లోవున్న ఉత్పత్తి విధానంలోనూ దానితోపాటే మన సమకాలీన సామాజిక వ్యవస్థ అంతట్లోనూ సమూలమైన విప్లవం రావడం అవసరం

ఈనాటి వరకు అస్తిత్వంలో వున్న ఉత్పత్తి విధానాలన్నింటికీ శ్రమ నుండి కేవలం అత్యంత తక్షణ ప్రత్యక్షోపయోగకర ఫలితాన్ని పొందడం లక్ష్యంగా వుంటూ వచ్చింది తర్వాత మాత్రమే ఉత్పన్నమై క్రమ పునరావృత్తి ద్వారాను సంచయనం ద్వారానూ కార్యరూపం ధరించే తదుపరి పర్యవసానాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరిగింది ఒకవంక భూమిపైన ఆదిమ సమష్టి స్వామ్యమనేది యే దశలోనైతే మానవుల మానసిక విజ్ఞత సర్వసాధారణంగా తక్షణమే లభించే దానికి పరిమితమై వుండేదో ఆ అభివృద్ధి స్థాయికి అనురూపంగా వుండేది మరొకవంక యీ ఆదిమ తరహా ఆర్థిక వ్యవస్థ వలన కలగగల దుష్ఫలితాలను సరిదిద్దేటందుకు కొంత అవకాశమివ్వగల మేరకు అదనంగా భూమి లభించేది ఈ అదనపు భూమి ఆక్రమణకు గురికావటంతో సమష్టి స్వామ్యం కూడా క్షీణించింది అయితే ఉత్పత్తికి సంబంధించిన ఉన్నత రూపాలన్నీ వేర్వేరు వర్గాలుగా జనాభా విభజనకూ తద్వారా పాలక వర్గాలకూ పీడిత వర్గాలకూ మధ్య వైరుధ్యాలకు దారితీశాయి ఈవిధంగా పీడిత ప్రజల కనీస జీవితావసర సౌకర్యాలను సమకూర్చడానికి మాత్రమే ఉత్పత్తి ఎంతమాత్రం పరిమితం కానందున పాలక వర్గపు ప్రయోజనాలే ఉత్పత్తికి చోదక శక్తిగా మారాయి ఈనాడు పశ్చిమ ఐరోపాలో అమల్లోవున్న పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో యిది అత్యంత సంపూర్ణమైన రూపంలో ఆచరణ రూపాన్ని దాల్చింది

ఉత్పత్తిపైనా మారకంపైనా పెత్తనం కలిగివున్న విడివిడి పెట్టుబడిదారులు తమ కార్యకలాపాల తక్షణోపయోగకరమైన ఫలితాన్ని గురించి మాత్రమే ఆలోచించగలుగుతున్నారు నిజానికి ప్రయోజనకరమైన యీ ఫలితం సైతం ఉత్పత్తి చేసిన లేదా మారకం వేసిన వస్తువు ఉపయోగ సమస్య మాత్రమే అయినంత మేరకు బాగా వెనక్కుపోయి అమ్మకం ద్వారా లాభాన్ని ఆర్జించడమే ఏకైక ప్రేరణ అవుతుంది *

★ ★ ★

బూర్జువా వర్గపు సామాజిక శాస్త్రమైన సంప్రదాయక రాజకీయార్థ శాస్త్రం ప్రధానంగా ఉత్పత్తికీ మారకానికీ సంబంధించిన రంగంలో మానవ కార్యకలాపాలు సూటిగా ఉద్దేశించిన సామాజిక పర్యవసానాలను మాత్రమే పరిశీలిస్తుంది ఏ సామాజిక వ్యవస్థకు యిది సైద్ధాంతిక అభివ్యక్తీకరణో ఆ సామాజిక వ్యవస్థకు యిది పూర్తిగా అనురూపమైనది తక్షణ లాభాల నిమిత్తమే వైయక్తిక పెట్టుబడిదారులు ఉత్పత్తి మారకాలలో నిమగ్నులై వున్నందున వెన్వెంటనే వచ్చే అత్యంత తక్షణ లాభాలను మాత్రమే ముందుగా పరిగణనలోకి తీసుకోవటం తయారిత లేదా కొనుగోలు చేసిన సరకును సాధారణంగా తానాశించిన లాభానికి అమ్మినంత కాలం అతను తృప్తితో వుంటాడు ఆ సరకుకూ ఆ కొనుగోలుదారుకూ తర్వాత ఏమయ్యేది అతనికి పట్టదు మానవ కార్యకలాపాల ప్రాకృతిక పర్యవసానాలకు సైతం యీ సూత్రమే వర్తిస్తుంది క్యూబాలో స్పానిష్ తోటల యజమానులు కొండ చరియలపైవున్న అడవులను తగులబెట్టి ఆ బూడిద నుండి అత్యంత లాభదాయకమైన ఒక తరం కాఫీ తోటలకు సరిపడిన ఎరువును సంపాదించారు

---

★ రాతప్రతి యిక్కడితో ఆగిపోయింది తరువాత వచ్చే సమాచారం వేరే కాగితంపై వున్నది తొలి ముసాయిదా చివరి కాగితం అంటూ ఒక గమనిక వేరే చేతిరాతతో వున్నది

---

తదనంతర కాలంలో భారీ వర్షాలు అరక్షితమైన భూమి పైపొరను తుడిచి పెట్టి బోడిరాతిని వదలినపుడు వారేమి లెక్క చేశారు ప్రకృతికి సంబంధించి సమాజంలో వలెనే ప్రస్తుత ఉత్పత్తి విధానం తక్షణ ప్రత్యక్ష ఫలితాన్ని గురించి మాత్రమే పట్టించుకుంటుంది అయితే యీ లక్ష్యసాధనకు ఉద్దేశించిన చర్యల దీర్ఘకాలిక ఫలితాలు అందుకు భిన్నంగా వుంటూ తరచుగా వ్యతిరేక స్వభావాన్ని కలిగి వున్నపుడు ఆశ్చర్యం ప్రకటితమవుతోంది సరఫరా-గిరాకి మధ్యవున్న సమతూకం తలకిందులుగా పరివర్తన చెందినపుడు ప్రతి పదేళ్ళ చక్రావర్తమూ దీన్ని నిరూపించినపుడు చివరకు జర్మనీ సైతం యీ ఘోర వినాశనం * విషయంలో చిన్న ప్రాథమికానుభవం పొందింది ఆశ్చర్యం ప్రకటితమవుతున్నది సమస్త సంపదా అంతకంతకూ శ్రామికేతరుల చేతుల్లో కేంద్రీకృతం అవుతుండగా ఒకరి స్వంత శ్రమమీద ఆధారపడిన వ్యక్తి స్వామ్యం తప్పనిసరిగా శ్రామికుల ఆస్తి హీనతగా మారినపుడు ఆశ్చర్యం ప్రకటితమవుతోంది **

**మూలం జర్మన్ భాషలో**

**ఎంగెల్స్ దీనిని 1876లో రచించాడు**

సుందరయ్య గ్రంథాలయ సంస్థ
ACC No 17866
హైదరాబాద్ 500032

---

* 873 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి యిది ప్రస్తావన జర్మనీలో 873 మేలో ప్రారంభమైన యీ సంక్షోభం ఎడవ దశకం చివరిదాక కొనసాగింది

** ఇంతటితో రాతప్రతి ఆగిపోయింది-సం

---

ప్రజాశక్తి బుక్‌హౌస్